నేటి దినపత్రిక

# సూర్య

శుక్రవారం
8 డిసెంబర్
2023
పేజీలు 8

గుంటూరు పల్నాడు

## మహిళలకు ఆటోలు పంపిణీ



**గుంటూరు, మేజర్ న్యూస్**

మహిళ శక్తి ఆటో పథకం క్రింద మొదటి విడతగా 8 మంది ఎస్సీ/ ఎస్టీ మహిళలకు రూ.24, 89,158ల విలువ గల ఆటో రిక్షాలను గురువారం మధ్యాహ్నం కలక్టరేట్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి తో కలసి జెండా ఊపి ప్రారంభించారు. లబ్దిదారులకు ఆటో రిక్షాల తాళాలు అందించి , ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని **మిగతా 3వ పేజీలో**

## రూ. 3.4 కోట్ల విలువైన సిగరెట్లు పట్టివేత

**గుంటూరు, మేజర్ న్యూస్**

గుంటూరు సి జి ఎస్ టి కమిషనరేట్ అధికారులు రెండు వేరు ప్రాంతాలలో అక్రమంగా తరలిస్తున్న జీఎస్టీ చెల్లించని 69 లక్షల 30 వేల సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ 3.4 కోట్లు ఉంటుందని సి జి ఎస్ టి కమిషనర్ సాదు నరసింహారెడ్డి తెలిపారు వారు అందించిన వివరాల ప్రకారం ఈనెల 5,6 తేదీలలో బాపట్ల జిల్లా సంతమాగులూరు వద్ద మరియు నెల్లూరు టౌన్ లోని %చీ.ఎ% 16 వద్దా అక్రమంగా సరుకులు సార్ వేస్తున్న రెండు వాహనాలను సి జి ఎస్ టి నిఘా విభాగం అధికారులు తనిఖీ చేయగా అందులో సిగరెట్లు తీసుకు వెళుతున్నట్లు కనుగొన్నారు. మొదటి వారంలో గోల్డ్ స్టెప్ ఫిల్టర్, గోల్డ్ విమల్ ఫిల్టర్, ప్యారిస్ వంటి బ్రాండ్లకు చెందిన 36 లక్షల సిగరెట్లు వివిధ పాలీ బ్యాగ్లలో ప్యాక్ **మిగతా 3వ పేజీలో**





# పల్నాడు వైసీపీలో..

# కొనసాగుతోన్న రచ్చ..!!

- అసంతృప్తి, బలహీనంగా ఉన్న సెగ్మెంట్లలో కసరత్తు
- సంక్రాంతి తర్వాత సెగ్మెంట్ల వారీగా సమావేశాలు
- చిలకలూరిపేట, సత్తెనపల్లిపై వ్యూహాత్మక నిర్ణయాలు
- గురజాల, నరసరావుపేటపై గజిబిజి
- గుంభనంగా ఎవరి వ్యూహం వారిదే
- సజ్జల, ధనుంజయరెడ్డి వద్ద తేలని పంచాయితీ



**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సరికొత్త ఒరవడికి కారారుంచుడుతున్నారు.తెలంగాణా ఎన్నికల నేపథ్యంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలతో అప్రమత్తంగా ఉండాలని భివించినట్లు తెలుస్తోంది. రెండసారి అధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో అనేక వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా టిడిపి ముఖ్యనేతల అడ్డాలపై గురి పెట్టారు.ఉమ్మడి గుంటూరు జిల్లాలో టిడిపి సీనియర్ నేతల సెగ్మెంటులపై గురి పెట్టిన జగన్ ప్రధానంగా పల్నాడు జిల్లాలో జరుగతోన్న పరిణామాలపై సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం అందుతోంది. జిల్లాలోని గురజాల, నర్సరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట, సత్తెనపల్లి, పెదకూపాడు నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా వైసిపి బలహీనంగా ఉన్న నియోజకవర్గాలను గుర్తించి ఆయా ప్రాంతాలను బలోపేతం చేసేలా జిల్లా కో-ఆర్డినేటర్లను రంగంలోకి దించిన అధినేత నియోజకర్గాలకు కూడా కో ఆర్డినేటర్లను నియమించే యోచన చేస్తున్నాట్లు సమాచారం అందుతోంది.జరుగతున్నట్లు సమాచారం అందులంతో ఇప్పటికే పల్నాడు జిల్లాలోని ఒక నియోజకవర్గంలో సీటు విషయంలో రచ్చ జరుగతోంది.అది అధిష్టానం దృష్టికి వెళ్ళినట్లు సమాచారం.ఈ విషయమై సీటు నాశిస్తున్న నేతలను పిలిచి పార్టీ రాజకీయ వ్యవహారాల సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టికి వెళ్ళడంతో సదరు నేతలను పిలిపించి నట్లు తెలుస్తోంది.నియోజకవర్గంలో మీ ఇద్దరి మధ్య నడుస్తోన్న పరోక్ష వార్ కారణంగా కార్యకర్తలు ఇబ్బంది పడే అవకాశం ఉందని అప్పటి వరకు సమన్వయం పాటించాలని కోరినట్లు తెలుస్తోంది.అయితే సీటు నాకే కావాలని 2019లో అధినేత జగన్ చెప్పినట్లుగా విన్నాయని ఈ సారి తప్పనిసరిగా నేను పోటీ చేయాల్సిందేనని సదరు నేత స్పష్టం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, **మిగతా 3వ పేజీలో**

## నిబంధనల మేరకు

# పంట నష్టం చెల్లిస్తాం

**కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి**

**ప్రత్తిపాడు మండలంలో పంటలను పరిశీలించిన అధికారులు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మిచౌంగ్ తుఫాన్ కారణంగా ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెం, వంగిపురం, పెదనందిపాడు మండలంలో రావిపాడు, జి.జి.పాలెం, వరగాని, కాట్రపాడు, పసులూరు గ్రామాలలో నీట మునిగిన పంటలను గురువారం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీఓ పి.శ్రీఖర్‌తో కలసి పరిశీలించారు. ప్రత్తిపాడు మండలం వంగిపురం, పెదనందిపాడు, రావిపాడు గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ప్రత్తిపాడు శాసన సభ్యురాలు మేకతోటి సుచరితతో కలసి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కలిసిన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట నష్టంపై ఎన్యూమేరేషన్ చేపట్టడం జరుగుతుందని, ఆ మేరకు నష్ట పరిహారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షం వల్ల పంట పోలాలలో వున్న నీటిని బయటికి పంపి పంటలను సాధ్యమైనంత మేర రక్షించుకునేందుకు చర్యలు తీసుకున్నట్లు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ ఫలితంగా దాదాపు రెండు రోజులు 4వ తేది ఉదయం నుండి 5వ తేది సాయంత్రం వరకు 36 గంటలలో చాలా మండలాలలో 20 సెంటి మీటర్ల కన్నా ఎక్కువగా వర్షపాతం నమోదు అయిందని, ముఖ్యంగా ప్రత్తిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు, తెనాలి మండలాలు, పొన్నూరు నియోజకవర్గంలోని కొన్ని మండలాలలో ఎక్కువ వర్షపాతం నమోదు అయిందన్నారు. ఇక్కడ పంటలకు సంబంధించి కొంత డ్యామేజి అయిందని, దాదాపు జిల్లాలో వరి, పెసర, మినుము, మిరప పంట దాదాపు కోతకు వచ్చి ఒక వారం 10 రోజులలో కోతలు మొదలవుతాయనే సందర్భంలో తుఫాన్ వల్ల వర్షపాతంతో రైతులు ఇబ్బందిని ఎదుర్కొన్నారన్నారు. పొలంలో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, నీటి పారుదల శాఖ అధికారులు, జిల్లా స్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు పని చేస్తున్నారని, పొలాలలో నీటిని ఎంత త్వరగా బయటకు పంపించగలమో చూస్తున్నామన్నారు. నిన్న అధికారులందరూ చాలా చోట్ల పొలాలను, డ్రైన్లను పరిశీలించడం జరిగిందని, ఇరిగేషన్ అధికారులు డ్రైన్లలో **మిగతా 3వ పేజీలో**



## టిడిపి - జనసేన నాయకుల పర్యటన



సత్తెనపల్లిప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి నియోజక వర్గం, ముప్పాళ్ల మండలం, గోళ్ళపాడు గ్రామంలో తుఫాన్ వల్ల గ్రామం లోకి వరదనీరు వచ్చి ఇండ్లు నీట మునిగాయి. ఈ వరద నీరు గ్రామం లోకి రావడానికి గల కారణం గ్రామంలోని చేపల చెరువు అని గ్రామ ప్రజలు తెలిపారు. చెరువు లోని నీరు దిగువకు వెళ్లకుండా చెరువుకు అడ్డుకట్ట వేయటం వల్లనే గ్రామంలోకి వరద నీరు రావడానికి ప్రధాన కారణం అని గ్రామస్తులు వాపోయారు. వరద నీటి వల్ల నీట మునిగిన గ్రామంలోని ఇండ్లను సత్తెనపల్లి నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ, గోళ్ళపాడు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గోపు శివయ్య, గోపు చిరంజీవి, గుండయ్య, సాదు శివయ్య, వెంకటరావు, సత్తెనపల్లి నియోజకవర్గం జనసేనపార్టీ టౌన్ నాయకులు రాడ్లు శ్రీనివాసరావు, ఐలం ఆదినా రాయణ, నాగరాజు, గోళ్ళపాడు గ్రామ టిడిపి, జనసేన నాయకులు పరిశీలించారు. తుఫాను వల్ల నష్టపోయిన వారికి తగిన ఆర్థిక సహాయ అందించి, ఎటువంటి అంటూ రోగాలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకువాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.

## తుఫాను బాధితులకు అన్నదానం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం,మించాగ్ తుఫాన్ నిర్వాసితులకు సత్తెనపల్లి పట్టణం 6వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ తోట అంబిక ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి జానీ బాబు, నాయకులు సర్వేపల్లి సీతారామాంజనేయులు, గన్నమనేని శ్రీనివాసరావు, చెరుకూరి వెంకట్రావు, రాడ్లు శ్రీను, ముత్తినేని నరేంద్ర, శ్రీను పాల్గొన్నారు.

## అంబేత్కర్ మెమోరియల్ ప్రతిభ అవార్డుల ప్రదానం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: పట్టణములో స్థానిక సిఆర్‌క్లబ్ లో నిర్వహిస్తున న్యూ షావోలిన్ కుంగ్-ఫూ ప్రతి సవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ పేరు మీద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగముగా గురువారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ ప్రతభ అవార్డుల కార్యక్రమము నిర్వహించారు. స్థానిక రజక కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందించింది. ముఖ్య అతిధిగా ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూషావోలిన్ కుంగ్-ఫూ అకాడమి గౌరవ అధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్య, దళిత చేతన్య స్రవంతి అధ్యక్షులు నల్లపు కోటేశ్వరరావు, న్యూ షావోలిన్ కుంగ్-ఫూ అకాడమి మాస్టర్స్ షేక్.దరియా వలి, కురిచేటే బ్రహ్మయ్య, బత్తుల విక్రమ్, యడ్ల సురేష్, పాలపాటి నాగరాజు, కొర్రపాటి రాంబాబు, ఇన్‌స్ట్రక్టర్స్ దుర్గప్రసా ద్, రబ్బానీ, శ్యామ్, కమ్మీరుద్దీన్, సుదీర్, రాజేష్, సాకేత్, విద్యార్థి విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# వంట నష్టపోయిన రైతులకు అన్ని విధాల ఆదుకుంటాం

## ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రొంపిచర్ల మండలంలోని రొంపిచర్ల, కొనకొంచవారిపాలెం, వడ్ల మూడివారి పాలెం, గ్రామాల్లో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన దెబ్బతిన్న, వరి, మొక్కజొన్న, సెనగ పత్తి, మిర్చి, పంటలని రెవెన్యూ, వ్యవసాయ ఇరిగేషన్ అధికారులతో కలిసి. పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలోని మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నీటిలో మునిగిన పొలాలను అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి రావాల్సిన పంట నష్టపరిహారం వచ్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి తగిన న్యాయం చేస్తానని అక్కడ రైతులతో హామీ ఇచ్చారు . అదేవిధంగా జరిగిన పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి, నివేదిక పంపి రైతులను తక్షణమే ఆదుకోవాలని అధికారులని ఆదేశించారు..ఈ కార్యక్రమంలో మండల అధికారులు తహసిల్దార్ , వ్యవసాయ ఏడీలు, ఏవోలు, హార్టికల్చర్ అధికారులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది మండల పార్టీ ముఖ్యనాయకులు, మండల అధ్యక్షులు, కార్పోరేషన్ డైరెక్టర్లు, మండల సొసైటీ అధ్యక్షులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, సొసైటీ సభ్యులు, మరియు వివిధ హోదాలో ఉన్న వైఎస్సార్సీపీ నాయకులు, పెద్ద ఎత్తున వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ఏమైందన్న జనసేన



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: గురుకుల విద్యాలయంలో విద్యార్థులు ఆకలితో బాధపడుతున్నట్లు, మెనూ ప్రకారం పెట్టాల్సినవి పెట్టకుండా,చాలీచాలని నీళ్ళ సాంబార్ పోసిన వీడియో వైరల్ అవ్వడంతో గురువారం నాడు జనసేన పార్టీ నాయకులు విద్యార్థులను సందర్శించి,మెనూ ప్రకారం భోజనం ఎలా పెడుతున్నారో తెలుసుకున్నారు.విద్యార్థులు మాట్లాడుతూ సమయానికి భోజనం అందించడం లేదని, ఒక్కొక్కసారి క్లాసులు సైతం మిస్ అవుతున్నాయని, చాలీచాలని భోజనం పెడుతున్నారని,అదేమిటని ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తున్నారని,విద్యార్థుల భోజనానికి వాడే సరుకుల్ని పక్కదారి పట్టిస్తున్నారని,ప్రిన్సిపాల్ కి సైతం తెలియజేసినా ఫలితం లేదని వాపోయారు.క్లాసులకు సరిపడా టీచర్లు లేరని, టీచర్ల కొరతతో మా విద్యాభ్యాసం సన్నగిల్లుతుందని బాధపడ్డారు.క్లాసు భవనాలు సైతం శిథిలావస్థకు చేరి వర్షానికి గదులు తడిసి ముద్ద అవుతుందని, శిధిలా వ్యవస్థకు చేరిన భవనాలు ఎప్పుడు కూలిపోతాయో అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నామని,స్కూల్ ఆవరణలో గుర్తు తెలియని యువకులు సంచరిస్తున్నారని,గత సంవత్సరం ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి విన్నవించుకోగా తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని,16 నెలలు దాటుతున్నా ఇంతవరకు హామీ నిలబెట్టుకోలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్,గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాశీం సైదా,మండల ఉపాధ్యక్షులు బయ్యవరపు రమేష్, ప్రధాన కార్యదర్శి గుర్రం కోటేశ్వరరావు, కార్యదర్శి దీకొండ కిరణ్,కంభం పాటి ముక్కంటి,పెడకోలిమి కిరణ్ కుమార్,జెస్సి పాల్గొన్నారు.

## ఫారం -7పై టిడిపి లీగల్ సెల్ ఫిర్యాదు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: అధికార పార్టీ నుంచి ఇబ్బడిముబ్బడిగా ఇస్తున్న ఫారం -7 తదితర అంశాలపై సత్తెనపల్లి ఆర్. డి.ఓ కార్యాలయ ఏ.ఓ కి సత్తెనపల్లి టి.డి.పి లీగల్ సెల్ నాయకులు గురువారం ఫిర్యాదు చేశారు. సత్తెనపల్లి పట్టణంలోని ఆర్.డి.ఓ కార్యాలయానికి పల్నాడు జిల్లా టి. డి.పి అధికార ప్రతినిధి, లీగల్ సెల్ సభ్యులు పూజల వెంకట కోటయ్య, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు, జయరాంలు వెళ్ళి అక్కడ ఉన్న కార్యాలయ ఏ. ఓకీ పిర్యాదు పత్రం అందించారు. ఈ సందర్బంగా అధికార పార్టీ వారు ఓటమి భయంతో ఇబ్బడిముబ్బడిగా ఫారం-7 లు అందిస్తున్నారని, వీటికి నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తికి సమాచారం అందించటం, వివరణ కోరాలని వారన్నారు. అంతే కాకుండా కేవలం తెలుగుదేశం పార్టీ వారికి సంబందించిన ఓట్లు తాలుకానే ఫారం-7లు అధికార పార్టీ వాళ్లు దాఖలు చేస్తున్నారని, వాటికి సంబంధించిన అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని, అంతేకాకుండా వాటికి సంబందించిన వివరాలు తెలుగుదేశం పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీల వారికి తెలియజేయాలని, మేము ఇచ్చిన పిర్యాదు పై సమగ్ర విచారణ చేయాలని కోరుతూ వారు పిర్యాదు పత్రాన్ని వారు అధికారులకు అందజేశారు.

## నష్ట పోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి



గురజాల, మేజర్‌న్యూస్: తూఫాన్ వల్ల నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటికం అంకారావు డిమాండ్ చేశారు. గురజాల మండలంలోని పల్లెగుంత గ్రామంలో మిచోంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన మిర్చి,మొక్కజొన్న, వరి పొలాలను గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటికం అంకారావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అని పేరులో ఉంటే సరిపోదని ఏద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న పంటలను మిర్చికి 30000,పత్తికి 15000, మొక్కజొన్న,వరికి 20000 రూపాయలు చొప్పున వెంటనే తక్షణ సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. హెలికాప్టర్లో పంట పొలాలను పరిశీలించకుండా స్వయంగా రైతులు వద్దకు వెళ్లి పంటను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిశీలించాలని ఆయన కోరారు. దాచేపల్లిలో చనిపోయిన కౌలురైతు యర్రంశెట్టి పెద నరసింహారావు కుటుంబానికి,20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రెసియా ప్రకటించాలని, జనసేన టిడిపి తరపున డిమాండ్ చేస్తున్నమ్మన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండి వీరస్వామి, మాజీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, దీకొండ పూర్ణ, జనసేన నాయకులు ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుమర్తి మణి, ప్రసాద్, అజీస్,చైతన్య, చిన్ని, కోటేశ్వరావు, గంగవరం గ్రామ ప్రెసిడెంట్ అనంతరవి నాగేంద్రబాబు, శంకర్,సుధాకర్, మనోహర్, హరి,సురేష్ తో పాటుగా పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలను పరిశీలించిన అధికారులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి మండలం, ఫణిదం- బట్లూరు గ్రామాల లో రైతులు వేసిన మిరప పంటను ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ జనని గురువారం తుఫాన్ కు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అధిక వర్షాల తరువాత ఉద్యాన పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆమె రైతులకు తెలియజేశారు. వర్షాలు అధికంగా కురవడంవలన లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలబడి మిరప, పసుపు, కూరగాయలు, అరటి వంటి ఉద్యాన పంటల్లో నీరు నిలబడి ముంపునకు గురై నష్టం వాటిల్లుతుంది. ఈ పరిస్థితుల్లో అధిక తేమ వల్ల వేర్ల ద్వారా మొక్క అవసరమైన పోషకాలను తీసుకోలేదు. మొక్కలు ఉరకెత్తి తలలు వాల్చుతాయి. పంటలను తెగుళ్ళు ఆశించడమే కాకుండా సూక్ష్మధాతు లోపాలు కూడా ఎక్కువగా కనబడే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పంట దశ, ముంపు ఉధృతిని బట్టి తగిన జాగ్రతలు పాటించినట్లైతే పంటను రక్షించుకొని నష్టాన్ని కొంతవరకు తగ్గించుకొనే అవకాశం ఉందని రైతులకు ఆమె వివరించారు.

## నరసరావుపేట ట్రాఫిక్ సిఐగా శోభన్ బాబు



నరసరావుపేట, మేజర్‌న్యూస్: నరసరావుపేట ట్రాఫిక్ సిఐ గా శోభన్ బాబు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందించారు. ఈయన గతంలో పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి పట్టణ సిఐ గా విధులు నిర్వహించారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తిం చాలని, నరసరావుపేట పట్టణంలో ప్రజలు ఎదుర్కొం టున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించాలని, పట్టణంలో ట్రాఫిక్ వ్యవస్థ ను మార్చుడానికి పాటుపడాలని, పట్టణంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని , ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండే విధంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.

## వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

**నగర అధికారులను ఆదేశించిన కమిషనర్ కీర్తి చేకూరి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు నగరంలో మిచౌంగ్ తుఫాన్ అనంతరం అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రణాళికా బద్ధంగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. గురువారం తుఫాన్ అనంతరం నగరంలో ప్రత్యేక పారిశుధ్య పనుల నిర్వహణ పై డిప్యూటీ కమిషనర్, ఎంహెచ్ఓ, శానిటరీ సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తుఫాన్ వలన వర్షం నీరు నిల్చిన ప్రాంతాల్లో బెయిల్ అవుట్ చేశాక ప్రజారోగ్య సిబ్బంది తప్పనిసరిగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని, అందులో భాగంగా బ్లీచింగ్ చల్లడం, రోడ్ల మీద పేరుకున్న సిల్ట్ తొలగించడం, కల్వర్ట్ ల వద్ద నిలిచిన అడ్డంకులను తొలగించడం చేయాలన్నారు. అధికారులంతా తమ పరిధిలోని ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై దృష్టిపెట్టాలన్నారు. కృష్ణానదికి తుఫాన్ వర్షాల వలన నీరు కొంత బురదతో వస్తుందని, నగర ప్రజలు త్రాగునీటిని కాచి వడకట్టుకొని త్రాగాలని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ రవీంద్ర, ఎంహెచ్ఓ (ఎఫ్ఏసి) మధుసూదన్, ఎస్.ఎస్.లు ఆనందకుమార్, ఆయుబ్ ఖాన్, సోమ శేఖర్ పాల్గొన్నారు.

## మహిళలకు ఆటోలు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

సక్రమంగా ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలుపుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ , డీఆర్డీఏ, వైయస్. ఆర్.కే.పి ద్వారా ఉన్నతి – మహిళ శక్తి పథకం ద్వారా ఎస్సీ / ఎస్టీ స్వయం సహాయక సంఘ సభ్యులకు ఆటోలను అందిస్తున్నదన్నారు. లబ్ధిదారు కోరుకున్న ఆటో మోడల్ ఖరీదులో పది శాతం వాటా చెల్లించాల్సి వుంటుందన్నారు. మిగిలిన 90 శాతం బ్యాంకుల ద్వారా ఋణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఋణాలపై ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందన్నారు. లబ్ధిదారు ఋణాన్ని 48 నెలవారీ వాయిదాలలో వడ్డీ లేకుండా చెల్లించడం జరుగుతుందన్నారు. ఎస్సీ / ఎస్టీ కమ్యూనిటీకి చెందిన ఎస్.హెచ్.జి సభ్యురాలై 18 నుండి 45 సంవత్సరాల వయస్సు లోపు వారై వుండాలన్నారు. ఈ రోజు ఆటో లు అందుకున్న 8 మంది ఎస్సీ /ఎస్టీ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు వెంకట శివరామి రెడ్డి , హరిహరనాథ్, స్వయం సహాయక సంఘ సభ్యులు , లబ్దిదారులు పాల్గొన్నారు.

## రూ. 3.4 కోట్ల విలువైన సిగరెట్లు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

చేయబడినవిగా గుర్తించారు. అదేవిధంగా రెండో వాహనంలో అవే బ్రాండ్లకు చెందిన33.3 లక్షల సిగరెట్లు తరలిస్తున్నట్టుగా గుర్తించారు. రెండు వాహనాలను నడుపుతున్న డ్రైవర్లు సుఖాలు చెల్లించడాన్ని సూచిస్తూ అవసరమైన పత్రాలను సమర్పించడంలో విఫలమయ్యారు స్వాధీనం చేసుకున్న సిగరెట్ ప్యాకేజీలలో తయారీదారి వివరాలు తయారు తేదీ గడువు తేదీతో సహా అవసరమైన ఎటువంటి గుర్తులు లేవు రవాణా యొక్క చట్టబద్ధతమైన అనుమానాలు తలెత్తి గుంటూరు సిసిఎస్టి కమిషనరేట్ లోనే ఎగవేత నిరోధక అధికారులు సిగరెట్లు నక్రం గారు రవాణా చేస్తున్నారు గ్రహించి మొత్తం సిగరెట్లు స్వాధీన పరుచుకున్నారు

## నిబంధనల మేరకు పంట నష్టం చెల్లిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నీరు పారుదలకు ఎక్కడెక్కడ అడ్డంకులు ఉన్నాయో, వాటిని తొలగిస్తూ డ్రైన్ లు బాగుచేస్తున్నారని, కొంత వాన తెరపించడంతో పాటు ఎండ రావటం వలన పరిస్థితి కొంత మేరుగ్గా ఉందని, రేపు సాయంత్రానికి పొలాల నుండి నీళ్ళను తీసివేయటం జరుగుతుందని భావిస్తున్నామన్నారు, దీని వలన రైతులకు ఎంతో కొంత ఊరట లభిస్తుందని భావిస్తున్నామన్నారు. ఎన్యుమరేషన్ కు వచ్చేటప్పటికి ప్రతి గ్రామంలో రెండు రోజుల తరువాత పొలం వద్ద ఎన్యుమరేషన్ చేయటం జరుగుతుందని , ఏ పంట నష్టం అయితే ఆ పంటను నమోదు చేసి సోషల్ ఆడిట్ కొరకు రైతు భరోసా కేంద్రాలలో జాబితాను ఉంచి తరువాత ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఒక్కరు కూడా మిస్ కాకుండా నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకోవడం జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తారన్నారు. డ్రైన్స్ లో కొన్ని చోట్ల ఇబ్బందులు ఉన్నాయని, సముద్రపు పోటు వలన సముద్రపు నీరు డ్రైన్ లలో ఎక్కువుగా ఉన్నదని, నీటిని తొలగించేందుకు ఇరిగేషన్ అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ఎక్కడైన డ్రైన్‌లు మరమ్మతులు చేయవలసి ఉన్నదో ఇరిగేషన్ అధికారులు నివేదికను సిద్ధం చేసి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ పంట పొలాల పరిశీలన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు రవీంద్ర బాబు, నీటి పారుదల శాఖ పర్యవేక్షక ఇంజనీరు ఉమా మహేశ్వర రావు, పిడి డ్వామా వెంకట శివ రామిరెడ్డి, తహశీల్దార్ , యంపీడీఓ లు, మల్లేశ్వరి, వ్యవసాయ మండల అధికారులు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోండి

### మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



వాసవి క్లాత్ మార్కెట్ లో విద్యుత్ అంతరాయ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు ఏ.పి.సి.పి.డి.సి.యల్ యస్.ఈ ని కోరారు. గురువారం మార్కెట్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు వారితో కలిసి ఎలక్ట్రికల్ యస్.ఈ తో మార్కెట్ లో విద్యుత్ అంతరాయ సమస్యల పై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, కాకాని రోడ్డు లోని వాసవి క్లాత్ మార్కెట్ కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దుస్తుల కొనుగోలుకు ప్రజలు అధిక సంఖ్యలో వస్తారని, మార్కెట్‌లో షాప్‌ల సంఖ్య పెరిగిందన్నారు. అందుకనుగునంగా మార్కెట్ విద్యుత్ అవసరాలు తీరేలా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని యస్.ఈ మురళి కృష్ణ యాదవ్‌ను కోరారు. స్పందించిన యస్.ఈ మాట్లాడుతూ, త్వరలో విద్యుత్ శాఖ అధికారులు మార్కెట్ ను పరిశీలించి డిమాండ్ ను అంచనా వేస్తారని, డిమాండ్ కు తగిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సదరు కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అడ్డగిరి సాంబశివరావు, కార్యదర్శి మురారిశెట్టి సుబ్బారావు,సభ్యులు తూనుగుంట్ల గౌరిశంకర్, చంద్రశేఖర్, ఆనంద, రాధ, పవన్ కుమార్, డి.ఈ.ఈ తిరుమలశెట్టి శ్రీనివాసరావు, గేదెల రమేష్ పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టాలి : మొహమ్మద్ నసీర్

**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి,డ్రగ్స్, వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన యువకులు ప్రజలపై దాడులు, బయవభ్రాంతులకు గురిచేయటంతో ఈ రోజు గుంటూరు జిల్లా అర్బన్ ఎస్పి ఆరిఫ్ హఫీజ్ గారిని కలిసి గంజాయి, డ్రగ్స్ ను అరికట్టాలని వినతి పత్రం ఇచ్చిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో అనేక శివారు ప్రాంతాల్లో గత సంవత్సరకాలం నుంచి పెద్ద ఎత్తున నగరవ్యాప్తంగా అనేక చోట్ల యువకులు నిరుద్యోగులు ముఖ్యంగా కార్మిక వర్గాలకు సంబంధించిన టు వంటి యువకులు ఈ రోజు గంజాయికి, మత్తు పదార్థాలకు డ్రగ్స్ కి బానిసలుగా మారినటువంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని ఎప్పుడు లేనటువంటి విధంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం నుంచి శివారు ప్రాంతాలుగా ఉన్న, పాత గుంటూరు,శివనాగరాజు కాలనీ ఆదిత్య నగర్ అలాగే స్టేడియం రోడ్లో ఉన్నటువంటి కట్టుబడి జరుగుతున్నటువంటి ఒక బిల్డింగ్లో అనేకచోట్ల 10 20 మంది యువకులు కూర్చొని మత్తు పదార్థాలు సేవిస్తున్న పరిస్థితులు ఉన్నాయని వారిని అడ్డుకొని నివారించాలని చూసిన వారిపై భౌతిక దాడులకు దిగుతున్నారని మొన్న రాత్రి ఒక ఇంట్లో నిద్రపోతున్నటువంటి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా గ్యాస్ లీక్ చేసి మత్తుకు బానిస అయిన వ్యక్తి గందరగోళం సృష్టించడం, ఒంటరిగా వెళ్తున్న మహిళపై భౌతికంగా దాడి చేయడం, పాత గుంటూరు ప్రాంతంలో డ్రెస్ కు బానిసైనా ఇద్దరు యువకులు కొట్టుకొని ఒకరు మరణించిన పరిస్థితి గాని గతంలో గుంటూరు నగరంలోనే అర్ధరాత్రి ఇటువంటి అలవాట్లకు బానిసలు అయినా యువకులు ఇద్దరు వాచ్మెన్లను హతమార్చిన పరిస్థితులు గాని ఇటువంటివి అనేక ప్రాంతాల్లో విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఇంత జరుగుతున్న గాని పోలీసులు గాని ఉన్నతాధికారులు గాని పట్టించుకునే పరిస్థితులు లేవని ఇప్పటికైనా పోలీసులు సాబ్ అధికారులు వీటిపై దృష్టి సారించి ఎక్కడైతే మత్తు పదార్థాలు అమ్ముతున్నారో పలుచోట్ల నిగాలు ఉంచాలని అలాగే ప్రభుత్వ వైన్ షాపుల వద్ద మద్యం తీసుకొని ఆ చుట్టుపక్కల రోడ్ల మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందికరంగా మారిన పరిస్థితులు ఉన్నాయని వాటన్నిటిని ఫోటోల రూపంలో సాక్ష్యాలుగా సమర్పించామని వీటిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యల్లవుల అశోక్, రియాజ్, మహంకాలి నరసింహ రావు, బ్రహ్మసాని శీను, మహమ్మదా,తదితరులు పాల్గొన్నారు



## నేడు తెనాలిలో చంద్రబాబు పర్యటన

### తెదేపా నేత ఆలపాటి వెల్లడి

**తెనాలి, మేజర్ న్యూస్ :** తుపాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిడానికి శుక్రవారం తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు తెనాలి వస్తున్నారని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. గురువారం తెనాలి నియోజకవర్గ పార్టీ కార్యాల యంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు. తొలుత నందివెలుగు పొలాలను పరిశీలించి అనంతరం పెదరావూరు రైతులతో మాట్లాడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీశ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కుద్దూస్, పెండెల వెంకట్రావు, మంగమూరి హరిప్రసాద్, శాఖమూరి చిన్న, మల్లవరపు విజయ్, గిరి గణేష్, కౌన్సిలర్లు అరుణ, దివి అనిత పాల్గొన్నారు.

# పల్నాడు వైసీపీలో.. కొనసాగుతోన్న రచ్చ..!!

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలో నన్ను కొందరు నేతలు డీగ్రేడ్ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని దీంతో నన్ను నమ్ముకున్న వారికి కూడా న్యాయం చేయలేక పోతున్నాను అందుకే సీటు అడుగుతున్నాను అని సజ్జలకు చెప్పినట్లు తెలస్తోంది. ఇదే విషయాన్ని ధనుంజయరెడ్డి వద్ద స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. ఇలాంటి ఒక్క నియోజక వర్గంలోనే కాకుండా పల్నాడు జిల్లాలోని మరో రెండు నియోజకవర్గాలలో కూడా ఇదే రచ్చ జరుగుతోంది.

**అధినేత జగన్ ప్రత్యేక దృష్టి,కొత్త ఒరవడికి శ్రీకారం :** వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు.రెండవసారి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్న జగన్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ప్రత్యర్థి టిడిపిలో సీనియర్లు పోటీచేసే సెగ్మెంట్లపై ప్రత్యేక దృష్టి సారించి వైసిపి జెండా ఎగరవేసేందు కు ప్రణాళికలు రచిసున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు మరో 5 మాసాలు మాత్రమే ఉన్న నేపథ్యంలో కేడర్‌కు అనేక సంకేతాలు ఇస్తున్నారు. గ్రామ స్థాయి కార్యకర్త నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు అనేక మార్గదర్శకాలు సూచిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా వైసిపి అధిష్టానం అందుకు అనుగుణంగా వ్యూహాత్మక చర్యలు తీసుకొంటోంది. ముఖ్యంగా పల్నాడు జిల్లా లో యరపతినేని శ్రీనివాసరావు ఇన్‌చార్జిగా ఉన్న గురజాల, టిడిపి జిల్లా అధ్యక్షుడు,వినుకొండ ఇన్‌ఛార్జి జీవి ఆంజనేయులు, మాజీ మంత్రి, చిలకలూరిపేట ఇన్‌ఛార్జిగా ఉన్న పత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి, ఇటీవలే టిడిపిలో చేరి సత్తెనపల్లి ఇన్‌చార్జిగా ఉన్న కన్నా లక్ష్మి నారాయణ, పెదకూరపాడు ఇన్ చార్జి కొమ్మాలపాటి శ్రీధర్ నియోజకవర్గాలపై ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ నియోజకవర్గాలలో మళ్ళీ వైసిపి జెండా ఎగిరే విధంగా వ్యూహాత్మకంగా వెళ్ళాలని ఆయా నియోజకవర్గం ఎమ్మెల్యేలకు సూచించినట్లు తెలుస్తోంది. దీని కనుగుణంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కో ఆర్డినేటర్లకు చెప్పిటనట్లు తెలుస్తోంది.

**సమస్యల సెగ్మెంట్లను కో ఆర్డినేటర్లకు అప్పగింత:** జిల్లాలో కొన్న సమస్యలు ఉన్న సెగ్మెంట్లను రీజినల్ కో–ఆర్డినేటర్లకు అప్పజెప్పాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుసోంది. అక్కడ అసంతృప్తి నేతలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించినట్లు తెలుస్తోంది. ఒక వేళ సమస్యలు పరిష్మారం కాకపోతే డైరెక్టుగా నాదగ్గరకు తీసుకురావాలని తెలిపినట్లు తెలుస్తోంది. సమస్యలను జఠిలంగా ఉంటే నచ్చజెప్పి చూడాలని వినకపోతే పార్టీ చర్యలు తీసుకుంటుందని, ఈ విషయంలో రాగ ద్వేషాలకు ఎవరైనా అతీతులు కారని సూచించినట్లు తెలుస్తోంది.

**సంక్రాంతి తర్వాత నియోజకవర్గాల వారీగా సమీక్షలు:** సంక్రాంతి పండుగ తర్వాత నియోజకవర్గాల వారీగా సమీక్షలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం అందుతోంది. ఇందులో భాగంగా అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను తెలియజేయాలని సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గడపగడప సమీక్షలో అనేక అంశాలపై ప్రస్తావన జరిగందని ఎన్నఇకలు పూర్తయ్యేంత వరకు ప్రజల మదిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**వరుస కార్యక్రమాలు చేస్తుంటే ఏమిటీ రచ్చ:** క్షేత్ర స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజల మదిలో ఉండేందుకు వైసిపి సర్కార్ ప్రత్యేక చర్యలు తీసుకొంటోన్న నేపథ్యంలో నియోజకవర్గాలలో ఏమిటీ రచ్చ అని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించి నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐప్యాక్ ద్వార నివేదికలు అందుకున్న జగన్ అందుకు అనుగుణంగా పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### రామచంద్రారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మాచర్ల పరిధిలోని దెబ్బతిన్న పంటలను పార్టీ నాయకులతో కలసి రామచంద్రారెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారనీ ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలలో వేసిన వరి పంట తీవ్రంగా నష్టపోయిందనీ,వరి కంకులు నీటిలో మునిగి కంకులన్నీ కుళ్లిపోయే స్థితికి వచ్చాయనీ, రైతులు ఎకరాకు రూ25 వేల నుంచి 35000 దాకా పెట్టుబడులు పెట్టి నిండా మునిగి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే స్పందించి వరి రైతులకు ఎకరాకు 20 నుంచి 30 వేలు నష్టపరిహారం, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ సొమ్మును వెంటనే రైతుల ఖాతాలలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రామచంద్రారెడ్డి వెంట పార్టీ నాయకులు వంగపాటి నాగరాజు, కొమ్ము కోటేశ్వరరావు, దొడ్డ శీను తదితరులు ఉన్నారు.

## ఉరుసు మహోత్సవంలో జాన్ సైదా



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని పోతవరం గ్రామంలో ఉన్న హజరత్ మౌలానా మౌల్వి మొహమ్మద్ అబ్దుల్లాభాషా 72వ ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పాల్గొన్నారు. ఈ ఊరుసుకు ఆయన 50వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతవరం సర్పంచ్ షేక్ అబ్దుల్ భాష, మానకొండ శేషురెడ్డి, పట్నం కరిముల్లా, నాగూర్, అనిల్, గౌస్, బుజ్జి, లాలు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య

రాజుపాలెం మేజర్ న్యూస్: మండలంలోని ఆకుల గణపవరం గ్రామంలో 8 మంది రైతులు 28 ఎకరాల అరటి తోట సాగు చేస్తుండగా మిచాంగు తుఫాన్ వల్ల పూర్తిగా దెబ్బతిన్న అరటి తోటను పరిశీలించిన మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య,, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ వల్ల మండలం



లోని అన్ని గ్రామాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని, అరటి మినుము, పత్తి, వరి, కూరగాయల తోటలు దెబ్బతిన్నాయని, వెంటనే వ్యవసాయ అధికారులు దెబ్బతిన్న పొలాలను పరిశీలించి, రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, చిన్న, సన్న కారు రైతులు, కౌలు రైతులు బాగా నష్టపోయారని వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పగడాల శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు

# రజక రాజకీయ చైతన్యమే లక్ష్యం

### జగన్ సైన్యంలో సర్వ సైన్యాధ్యక్షుడిని

### రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు





సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: రజకులు విశ్వాస పాత్రులని రాజకీయంగా, ఆర్థికంగా ఎదగని సామాజికవర్గమని వీరిలో రాజకీయ చైతన్యం, నాయకత్వం మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని వైయస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ రజక ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమానికి రజక రాష్ట్ర సంఘం అధ్యక్షులు పాతపాటి అంజిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ నియోజకవర్గంలో రజకులు సుమారు పదివేల మంది ఉన్నారని వీరందరినీ గుర్తించి సముచిత స్థానాన్ని గౌరవాన్ని అందిస్తున్నామన్నారు. పట్టణ దోబీ ఘాట్ లోని గంగమ్మ గుడి అభివృద్ధికి మూడు లక్షల విరాళం ఇస్తున్నట్టు అంబటి ప్రకటిం చారు. గ్రామాల్లో ధోభీ ఘాట్‌ల ఏర్పాటుకు ఉన్నవాటిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. రజక ఐలమ్మ విగ్రహ స్థాపనకు సహకరిస్తామన్నారు. రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు పాతపాటి అంజిబాబు మాట్లాడుతూ సమాజంలో ఆత్మగౌరవంతో జీవించేలా చట్టసభల్లో అవకాశం కల్పించాలని కోరారు. మనల్ని గుర్తించి, గౌరవించి ప్రత్యేక ఆత్మీయ సమా వేశం ఏర్పాటు చేసిన అంబటికి కృతజ్ఞతలు తెలియజేసారు.

సమావేశంలో నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగూర్ మీరాన్ తదితరులున్నారు.

కార్యక్రమంలో కంటేపూడి సర్పంచి యమునా బెబ్బులి, గుడిపూడి సర్పంచ్ తోరటి తిరుపతయ్య, నాయకులు హరిబాబు, బసవయ్య, నరసయ్య, సైదారావు పాండురంగారావు కొండలు, సాంబయ్య తదితరులున్నారు.పట్టణ 30 వ వార్డు ఇన్చార్జి ఉల్లంగుల ప్రసాద్, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కో కన్వీనర్లు కుర్చేటి వెంకయ్య , మందడపు శివసాయి నాయకులు శ్రీనివాసరావులు కార్యక్రమ నిర్వహణకు కృషి చేశారు.

## గిరిజన బాలికల పాఠశాలను సందర్శించిన జనసేన



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: గిరిజన బాలికల గురుకుల పాఠశాలను జనసేన పార్టీ నాయకులు గురువారం సందర్శించారు. బాలికలకు మెనూ ప్రకారం అందించడంలేదని వీడియో వైరల్ కావడంతో పిడుగురాళ్ల జనసేన నాయకులు బాలికల హాస్టల్ను సందర్శించారు. హాస్టల్లో వసతులను పరిశీలించారు. అనంతరం వారు విద్యార్థులతో సమస్యల గురించి ఆరా తీశారు. వసతి గృహంలో బాలికలకు సక్రమంగా సౌకర్యాలు కల్పించడం లేదని మెరుగైన వస్తువులు వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే బాలికల రక్షణ దృష్ట్యా పలు చర్యలు చేపట్టాల్సిందన్నారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని తప్పకుండా అందించాలన్నారు. సక్రమంగా విద్యార్థులకు ఆహారం అందించని వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరని, ఉపాధ్యాయుల కొరత బాలికల విద్యపై ప్రభావం చూపిస్తుందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి గిరిజన బాలికల పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల జనసేన మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ , జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాసిం సైదా, మండల ఉపాధ్యక్షుడు బయ్యవరపు రమేష్, ప్రధాన కార్యదర్శి గుర్రం కోటేశ్వరరావు, డికొండ కిరణ్, ముక్కంటి, పెద్దకొలిమీ కిరణ్, జెస్సి పాల్గొన్నారు.



## స్పెషల్ డ్రైవ్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని మీచోంగ్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని గురువారం పరిశీలించారు. జాలయ్య కాలనీ త్రాగునీటి చెరువు, గంగమ్మ గుడి చెరువు, రూత్ డైక్ మెన్‌నగర్, సింగ్‌నగర్ చెరువుల నుండి నీరు పొలంలోకి ప్రవహిస్తున్నందున ఆయా పనులను స్పెషల్ డ్రైవ్ ద్వారా పూర్తి చేయాలని ఆయన మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు మున్సిపల్ డిఈ. రమణ, ఏఈ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ వున్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లో నిలిచిపోయిన నీటిని కూడా వెంటనే మోటర్ల ద్వారా డ్రైనేజీకి తరలించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. దోమల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కూడా తగుచర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన ఆదేశించారు.

## ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఆటోలు పంపిణీ



నరసరావుపేట మేజర్ న్యూస్: ఉన్నతి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని అర్హత కలిగిన 5 గురికి గురువారం ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఆటోలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్, నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ వడ్డీలేని రుణాలు ద్వారా ఈ ఆటోలు పంపిణీ చేసినట్లు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. కాలంతోపాటు పోటీ పడుతూ రయ్..రయ్ అని బతుకు బండిలో దూసుకుపోతున్నారు. మగవారికి సైతం కష్టంగా అనిపించే ఆటోడ్రైవర్ వృత్తిని ఎంచుకుని ఆత్మస్థైర్యంతో సాగుతున్నారు. మహిళల ఆసక్తిని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలను మరింత మెరుగు పరిచేందుకు వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తోంది ఇందుకోసం డీఆర్‌డీఏ–వైకేపీ ద్వారా ఉన్నతి పథకాన్ని అమలు చేస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామాలు మండలం మరియు గ్రామాలు సంబంధించిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహ ధ్వంసం సిగ్గు చేటు




నరసరావుపేట మేజర్ న్యూస్: బాపట్ల మండలం భర్తిపూడిలో ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేయ డం అత్యంత దుర్మార్గమని నరస రావు పేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం ద్వారా వైసీపీ మూకల చిల్లర చేష్టలు మరోసారి బయట పడిందన్నారు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి విధ్వంసం, అరాచకం తప్ప సాధించిందేమీ లేదన్నారు.అధికార మదంతో అన్నగారి విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దుండగులు అంటూ దోషుల్ని తప్పించే ప్రయత్నం చేస్తే... ప్రజలు చూస్తూ ఊరుకోరు అని హెచ్చరించారు. విగ్రహాలు పగుల గొట్టినంత మాత్రాన ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ పై ఉండే అభిమానాన్ని తగ్గించలేరని గుర్తుంచుకోవాలని సూచించారు.

## నరసరావుపేట మెడికల్ షాపులలో విజిలెన్స్ దాడులు

నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేటలోని మెడికల్ షాపులపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. విశ్వసనీయమైన సమాచారము మెరకు "నరసరావుపేట లోని మెడికల్ షాపులలో బిల్లులు లేకుండా, ఫార్మాసిస్ట్ లేకుండా నాణ్యత లేని నాసిరకం మందులు అమ్ముచున్నారనే సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ వారి ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు రెండు టీములుగా స్థానిక డ్రగ్స్ ఇన్స్పెక్టర్‌తో కలసి నరసరావుపేటలోని వివధ ప్రాంతాల్లో ఆకస్మిక తనఖీలు నిర్వహించారు. నరసరావుపేట మల్లమ్మ సెంటర్‌లోని గోపాలకృష్ణ మెడికల్స్, వెంకట కృష్ణ మెడికల్స్, వెంకట మురళి మెడికల్ స్టోర్‌లలో ఈ క్రింది లోపాలను గుర్తించారు. మూడు షాపులలో డాక్టర్ ప్రేస్క్రిప్షను లేకుండా మెడిసిన్స్ అమ్ముచున్నట్లు కనుగొన్నారు. అమ్మకపు బిల్లులు లేకుండా మెడిసిన్స్ విక్రయించుచు న్నారు. షెడ్యూలు రిజిస్టర్ నిర్వహించుట లేదు.గోపాల కృష్ణ & వెంకట కృష్ణ మెడికల్ షాపులలో ఫార్మాసిస్ట్ లు లేకుండా మెడిసిన్స్ విక్రయించుచున్నారు. మూడు షాపులనుండి శాంపిల్స్ సేకరించి డ్రగ్ కంట్రోల్ లాబొరేటరీ, విజయవాడ వారికి పంపుచున్నారు. పైతనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ ఇన్స్పెక్టర్స్ ఎ.శ్రీహరిరావు, ఎస్.శ్రీనివాసులురెడ్డి, అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వై.శివనారాయణ స్థానిక డ్రగ్ ఇన్స్పెక్టర్స్ డి.సునీత మరియు విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రం నుంచి విడుదలైన స్మార్ట్ సిటీ నిధులు దుర్వినియోగ పరుస్తున్న ప్రభుత్వం



గుంటూరు, మేజర్ న్యూస్: జనసేన పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ నగరంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజలతో ప్రభుత్వం చేస్తున్న రోడ్లకు సంబంధించిన మరమ్మత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేరెళ్ల సురేష్ నగరంలోని 13వ వార్డులో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, నగర అధ్యక్షులు మాట్లాడుతూ 2014 టిడిపి ప్రభుత్వం హయాంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో కొన్ని నగరాలను స్మార్ట్ సిటీ నగరాలుగా ఎంపిక చేసింది, కొంత జాప్యం వల్ల స్మార్ట్ సిటీ నగరాలకు విడుదల కావల సిన నిధులు ఆ సమయంలో విడుదల కాలేదు, ఆ నిధులు కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం విడుదల చేస్తుంది. విడుదలైన నిధులన సరైన విధానంలో ఉపయోగించడం చేతగాక అవగాహన లేని ఈ వైసీపీ ప్రభుత్వం గుంటూరులో ప్రధాన కోడలిలో ఉన్న రోడ్లు ఏటువంటి మరమత్తులు అవసరం లేకపోయినా, మంచిగా ఉన్న రోడ్లను పగలగొట్టి ప్రజలను ఇబ్బంది పాలు చేయడమే తప్ప అందులో నయా పైసా కూడా ఎవరికి ఉపయోగం లేదని, ఎందుకు రోడ్లు పగలకొడుతున్నారో ఎందుకు మరమ్మత్తులు చేస్తున్నారో వారికి కూడా సరైన అవగాహన లేదు, సరైన రోడ్లు లేని చోట రోడ్లు వేయకుండా, వీధి లైట్లు లేని చోట వీధిలైట్లు వేయకుండా, మంచినీటి సదుపాయం కల్పించకుండా ప్రజలను ఇబ్బంది పాలు చేస్తుంది తప్ప ఎక్కడైతే ప్రజలకు అవసరం లేదో అక్కడ బాగున్న రోడ్లన్నీ పగలగొట్టి మరమ్మత్తుల పేరుతో నాశనం చేయడమే తప్ప అందులో ఎవరికీ ఉపయోగపడింది కూడా లేదు, పగలగొట్టిన రోడ్లు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా గుంతలు మయం చేస్తున్నారు, కాంట్రాక్టర్ల కమిషన్లకు కక్కుర్తి పడి స్థానిక నాయకులు, కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా మన గుంటూరు నగరానికి స్మార్ట్ సిటీ పేరిట విడుదలైన నిధులను నాయకులు వారి జోబులు నింపుకుంటున్నారని తెలిపారు.

# పోలీసుల సంక్షేమం కోసం ఐక్యంగా కలిసి పనిచేద్దాం : ఎస్పి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ పోలీసు కార్యాలయంలోని ఎస్పీ చేంబర్ లో గుంటూరు జిల్లా పోలీస్ పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులతో వెల్ఫేర్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దామని సూచించారు. ప్రస్తుతం గుంటూరు జిల్లాలో పని చేస్తున్న పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష చేశారు. ఆరోగ్య, విద్య , విధులు, తదితర అంశాల పరంగా చేపట్టాల్సిన సంక్షేమ చర్యలను అందర్ని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్ళాదామని కోరారు. సమావేశంలో గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీ బాల సుందర రావు, స్పెషల్ బ్రాంచ్ సి ఐ బాల సుబ్రమణ్యం, గుంటూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఆరోగ్య రాజు, ఆర్ఐ రాజారావు, జిల్లా పోలీ సు అధికారుల సంఘం ప్రతినిధులు, యస్ ఐ కిషోర్, ఆర్ యస్ ఐ వెంక టేశ్వరావు, రామకృష్ణ, కరి ముల్లా, లక్ష్మణ్, మైలా సాంబశివ రావు, రత్నా వలి, మోషే బాబు, హుసేన్, జాన య్య డిపిఓ స్టాఫ్ మరియు యస్ పిసిసి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరులో “పచ్చిగా”పచ్చిపప్పు అక్రమ వ్యాపారం..!!



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణంలో అక్రమంగా పచ్చిపప్పు వ్యాపారం నిరాఘాటంగా కొనసాగుతుంది. భారత ప్రభుత్వం యొక్క వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆహారం మరియు ప్రజా పంపిణీ (నాఫెడ్, ఎన్.సి.సి.ఎఫ్) ద్వారా అమ్మవలసిన పచ్చిపప్పు ను ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా తరలించి గుంటూ రు జిల్లాలోని పొన్నూరు పట్టణా న్ని కేంద్రంగా చేసుకొని పొన్నూ రు పట్టణం లోని ఓ ప్రైవేటు దుకాణంలో, మండల పరిధిలో ని నండూ రులో గూడౌన్లు ఏర్పాటు చేసు కొని విచ్చలవిడిగా పచ్చిపప్పు ప్యాకెట్లను అక్రమంగా సీలుతీసి లూజుగా, ప్యాకెట్లు, బస్తాల్లో నింపి రీప్యాక్ చేసి 1కేజీ రూ.60 అమాల్సిన పచ్చిపప్పు ను రేటు పెంచి 1కేజీ రూ.80కి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయం తెలిసి పొన్నూరు మండల తహసీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ ఆధ్వర్యంలోని రెవెన్యూ అధికారులు, సిబ్బంది బుధవారం పట్టణంలోని దుకాణంపై, నండూరులో గూడౌన్లపై దాడులు నిర్వహించారు. అక్రమంగా అమ్మకానికి సిద్ధం చేసి నిల్వ ఉంచిన పచ్చిపప్పు సరుకును పరిశీలించారు. ఈ అక్రమ దందా వెనక ప్రముఖ ఛానల్ మీడియా ప్రతినిధి ఉన్నట్లు సమాచారం . దీనిపై విజిలెన్స్ అధికారులు లోతు గా పరిశీలిస్తే మరిన్ని వివరాలు బయటకు వస్తా యని పలువురు కోరుతున్నారు .దీనిపై మీడియా ప్రతినిధులు వివరణ కోరగా పచ్చిపప్పు అక్రమ విక్రయాలపై విచారణ నిర్వహిస్తున్నామని, మరింత పూర్తి సమాచారం కోసం విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు, విచారణ జరిపిన తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని తహసీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్ మీడియాకు తెలిపారు.

# కులగణనపై మాట్లాడని ప్రతిపక్ష పార్టీలు



మంగళగిరి, మేజర్ న్యూస్: పార్లమెంట్ లోపల కుల గణనపై ప్రతిపక్ష పార్టీల మాట్లాడడం లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసనం శంకర్రావు విమర్శించారు. గురువారం మంగళగిరి పట్టణంలో గల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసమానతలు తొలగి సామాజిక న్యాయం జరగాలంటే ఓబిసి కుల గణన తప్పనిసరిగా చేయాలని అన్నారు. కుల గణన చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించినప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ కుల గణనపై మాట్లాడడం లేదని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువ జన సంఘం అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ సమావేశాలైన కుల గణన చేపట్టాలని లేనిచో 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ నాగమల్లేశ్వర మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం బిసి ఓట్లు దండుకొని రాజకీయ పబ్బం గడుపుకోవడానికి చూస్తున్నాయని విమర్శించారు. పార్లమెంట్ లోపల మాట్లాడండి ప్రతిపక్ష పార్టీలను రానున్న ఎన్నికల్లో బీసీలు బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో సాంస్కృతిక కార్యదర్శి ముప్పన వెంకటేశ్వరరావు గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాసరావు యువజన అధ్యక్షులు ఆలా శివాజీ పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ మహిళ నాయకులు గొడ్డెలగల జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్లను సక్రమంగా సరఫరా చేయాలి

మంగళగిరి, మేజర్ న్యూస్: గత నాలుగు రోజులుగా మంగళగిరి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో తాగునీరు సరఫరా లేక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే తాగునీరును సరఫరా చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. గురువారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తెలిపారు. పట్టణ ప్రజలు తాగునీరు సరఫరా లేక కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులను అడుగుతుంటే సరైన సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. మోటార్లు పాడైపోయినయ్ అని, విద్యుత్ ట్రాన్స్ఫర్ పాడైందని, పైప్ లైన్ పగిలిందని రకరకాలుగా చెబుతున్నారని అన్నారు. గతంలో మున్సిపాలిటీగా ఉన్నప్పుడు అధికార యంత్రాంగం వెంటనే స్పందించి తాగునీరుకు ఇబ్బంది లేకుండా చూసేవారని అన్నారు. కార్పొరేషన్ అయిన తర్వాత అధికారుల పనితీరులో మార్పు వచ్చిందని అన్నారు. సమన్వయం చేసుకోవడంలో గాని, సమస్య ఎక్కడుందో గుర్తించలేని స్థితిలో కార్పొరేషన్ అధికారులు ఉన్నారని విమర్శించారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రతినిత్యం మంగళగిరిలో తిరుగుతూనే ఉంటారని తాగునీటి సమస్య గురించి ఎందుకు తెలుసుకోవడం లేదని అన్నారు. వెంటనే అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే కలగజేసుకొని తాగునీటి సరఫరా ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.




# రైతుకు నష్టపరిహారం అందించి మద్దతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేయాలి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని తుఫాను ప్రభావంతో నీట మునిగిన పంట పొలాలను గురువారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు. లోకం భాస్కరావు పరిశీలించారు. ఈమని గ్రామంలో నీట మునిగిన వరి పంటలను రైతులతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ తుఫాన్ వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట తుఫాను బీభత్సానికి నీట మునిగిందని కన్నీరు మున్నీరవుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి రైతుకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు జరిపి రైతాంగంను ఆదుకోవాలని అన్నారు .వరితోపాటు పసుపు ,మినుము, పెసర ,అరటి తదితర వాణిజ్య పంటలు కూడా నష్టపోయి రైతులు పీకల్లో తు కష్టాల్లో మునిగిపోయారని రైతులు సేద్యం చేయలేని పరిస్థితికి దిగజారిపోతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం, చెల్లించాలని మద్దతు ధరకే తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని భాస్కరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రైతులు వేణు ,నారాయణ శ్రీనివాసరావు, నరసింహారావు వెంకటేశ్వర్లు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి సిపిఎం పార్టీ డిమాండ్

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలో వరి తుఫాను దెబ్బకి నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం రెవెన్యూ కార్యాల యంలో సిపిఎం పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భం గా మండల పార్టీ నాయకులు బాలరాజు మాట్లాడుతూ తుఫాన్ వల్ల వరి పంట పొలాలు తీవ్రంగా నీట మునిగి అపార నష్టం కలిగిందన్నారు. అధికా రులు ప్రభుత్వం వెంటనే సర్వే చేసి అంచనా వేసి నష్టపరిహారాన్ని ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కమిటీ తరఫున డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజే యడం జరిగిందన్నారు. వరితోపాటు అరటి, నిమ్మ ,వాణిజ్య పంటలు కూడా దెబ్బతిన్నాయన్నారు. మినుము, పెసర ,మొక్కజొన్న పంటలకు విత్తనాలను సబ్సిడీపై అందించి రైతు.లను ఆదుకోవాలని అన్నారు .గతంలో రైతులు ఎదపెట్టి చాలా నష్టపోయారని నేడు ఈ తుఫాన్ వలన తీవ్ర నష్టం కలిగిం దన్నారు. రైతాంగ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని, యుద్ధ ప్రాతిప దికన సర్వే జరిపి రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నడకుదురు యోగేశ్వరరావు యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు కోటయ్య ,పోతురాజు, భాస్కరరావు పాల్గొన్నారు.

## రైతుకు నష్టపరిహారం అందించాలి : మాజీమంత్రి ఆలపాటి

తెనాలిరూరల్, మేజర్ న్యూస్: రైతుకు నష్టపరి హారం అందించి మద్దతు ధరకే గింజలను ప్రభు త్వం కొనుగోలు చేయాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని హాఫ్పేట,గుడివాడ, ఎరుకలపూడి గ్రామాలలో తుఫాను ప్రభావంతో నీట మునిగిన పంట పొలా లను గురువారం మాజీమంత్రి ఆలపాటి రాజేం ద్రప్రసాద్ పరిశీలించారు.అదేవిధంగా కొల్లిపర మండలంలోని హనుమానుపాలెం,పిడపర్తిపాలెం గ్రామాలలో నీట మునిగిన వరి పంటలను రైతుల తో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తుఫాన్ వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట తుఫాను బీభత్సానికి



నీట మునిగిందని కన్నీరు మున్నీరవుతున్నారన్నారు .ప్రభుత్వం స్పందించి రైతుకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం మద్దతు ధరకే ధాన్యాన్ని కొను గోలు జరిపి రైతాంగం గంసు ఆదుకోవాలని అన్నా రు.వరి తోపాటు పసుపు, మినుము, పెసర, అరటి తదితర వాణిజ్య పంటలు కూడా నష్టపో యి రైతులు పీకల్లోతు కష్టాల్లో మునిగిపోయారని రైతు లు సేద్యం చేయలేని పరిస్థితికి దిగజారి పో తున్నారన్నారు.ప్రభుత్వం స్పం దించి నష్టపరిహారం, చెల్లించాలని మద్దతు ధరకే తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ సర్పంచ్ రాకేష్,తెదేపా నాయకులు ఉన్నారు.

## టిడ్కో గృహాలలో విద్యుత్ లేక ఇబ్బందులు



పొన్నూరు మేజర్ న్యూస్ : టిట్కో ఇళ్లలో గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే విద్యుత్ ను పున రుద్ధరించాలని సిపిఐ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు బాంబే టైలర్ షేక్.బాబుఅధ్యక్షత వహించాగా ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరే టి రామారావు మాట్లాడుతూ ఎంతో కష్టపడి, రోజువారి పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్న శ్రామికులు రాత్రికి ఇంటికి వచ్చేసరికి కరెంటు లేక పిల్లా,పాపలతో, వృద్ధులతో చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమములో. ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి క్రిష్ణ కుమారి,సంధ్య, లక్ష్మీ తిరుపత మ్మ,లక్ష్మీ మైమూన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుఫానుకు ముంపుకు గురైన పొలాలను పరిశీలించిన సిపిఐ నాయకులు



పొన్నూరు మేజర్ న్యూస్ : సిపిఐ ఆధ్వర్యంలో పంట పొలాలను గురువారం పరిశీలించడం జరిగి నది .ఈ కార్యక్రమానికి పొన్నూరు పట్టణ కార్య దర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ వేల ఎకరాలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరు మున్నీ రవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాను వల్ల తీవ్ర నష్టం వాటిలిందని రైతులు కన్నీరు మున్నీరు అవుతు న్నారన్నారు .అధికారులు వెంటనే రెండు మూడు రోజుల్లో పంటల నష్టాన్ని అంచనా వేసి రైతన్నలకు నష్టపరిహారాన్ని అందించాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ గా తాసిల్దార్ కార్యాలయాన్ని, పంట నష్టపోయిన రైతులతో ముట్టడిస్తా మని పుప్పాల హెచ్చ రించారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభా వంతో రెండు రోజులుగా కురుస్తు న్న వర్షాలకు పెనుగాలులకు పొన్నూరు నియోజకవ ర్గంలోని పంటలను నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని భారీ వర్షాలకు ఎటు చూసినా పంట పొలాలను వరద నీటిలో మునిగి నీటిలో తేలుతున్న వరి ఓదెలు కోతకు వచ్చి పనాలు నేల వాలి నీట మునగడంతో రైతుల ఆశలు గల్లంతయాయని. వర్షానికి పడిన సైరంతా తడిసి పోయిందని చేల్లో నీరు పోయే దారి లేక రైతులు అల్లాడిపోతున్నారని అన్నారు. కోసిన ధాన్యాన్ని రోడ్డుమీద ఆరబోసుకున్నప్పటికీ తడిసిపో యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నల గోడు ప్రభుత్వా నికి చేరాలని, తుఫాన్ కోలుకోని విధం గా దెబ్బతీ సిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక మొక్కజొన్న, మిరప పంటలను తుఫాను కోలుకో లేని దెబ్బతీసి వేలాది ఎకరాలలో రైతులకు నష్టాల ను చవిచూపించిందని వారు ఆవేదన చెందారు. రైతులకు ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థా యిలో నష్టపరిహారం ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని త్వరగా అందించాలని. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు మూడు రోజుల్లో రైతులకు, నష్టపోయిన పంటను అంచనావేసి, నష్టపరిహారాన్ని, అందించాలని, అందించలేని పక్షంలో సిపిఐ పార్టీ తరపున తాసి ల్దార్ కార్యాలయాలు దిగ్బంధం చేస్తామని హెచ్చ రించారు ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ గుంటూరు జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టిన్ రైతు సంఘం నాయకులు గుమ్మడి సురేష్ కత్తుల కోటయ్య బదే సాయి చింతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిపురం సిఐగా వీరేంద్రబాబు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగరం పట్టాభిపురం సిఐ గా వీరేంద్రబాబు గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరిం చారు. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న రాజశేఖర్ రెడ్డి బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో నరసరావుపేట 2 టౌన్ సిఐగా పనిచేస్తున్న వీరేంద్రబాబును నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సైగా 2007 బ్యాచ్ చెందిన ఈయన గతంలో నెల్లూరు, తుళ్లూరు, పిడుగురాళ్ల, సిఐడి తదితర చోట్ల పనిచేశారు.

## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

చేబ్రోలు మేజర్ న్యూస్ : మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన చేబ్రోలు మండలంలోని చేబ్రోలు, శేకురు, శాలపాడు, సుద్దపల్లి, వెజెండ్ల, నారకోడూ రు గ్రామాలలో దెబ్బతిన్న పంట పొలాలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గురువారం పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం పేరుకే.. రైతు శ్రామిక ప్రభుత్వం అని పేరు పెట్టుకుంది., ఈ నాలుగేళ్ళ లో రైతులకు చేసింది ఏమి లేదని ఆయన దుయ్యబట్టారు. తుఫాన్ కారణంగా కొన్ని వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లితే వైకాపా ప్రభు త్వం నేటి వరకు రైతులకు చెల్లించే నష్ట పరిహా రం గురించి మాట్లాడక పోవటం చాలా దారుణ మన్నారు. వైకాపా ప్రభుత్వం చేసిన తప్పులను ఎవరు అయిన ఎత్తిచూపితే .. వెంటనె మీడియా



ముందుకు వచ్చి మాట్లాడే సలహాదారులు ఏ శాఖ ఎవరిదో తెలియక పోయినా నోరు పరేసుకునే వైకాపా మంత్రులు నేడు రైతులు తుఫాన్ కారణం గా పంట పొలాలు దెబ్బ తింటే నేడు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు.వరి పంటకు ప్రతి ఎకరాకు 30000/- రూపాయల కు పైగా కౌలుచె ల్లించి, 30000/-నుండి 50000/- వరకు పెట్టుబ డి పెట్టి చేతికి వచ్చే సమయంలో తుఫాన్ కారణం గా నష్టపోయారు.. అలాగే మన ప్రాంతం లో మిరప, పత్తి , కూరగాయల పంట లు కూడా తీవ్ర నష్టం ఏర్పడ్డయి ప్రతి ఎకరాకు కనీసం 1 లక్ష నుండి 150000/- రూపాయల వరకు పెట్టిబడి పెట్టి నేడు దిక్కు తోచని పరిస్థితి లో వున్నారు.ఎలాంటి వివక్షత లేకుండా నష్టపోయిన పంటను నమో దు చేసి యుద్ధ ప్రాతిపదికన రైతులకు నష్టపరిహారం అందించక పోతే, మార్కెట్ యార్డ్ ని, రైతు భరోసా కేంద్రలోను ముట్టడిస్తాం మని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షులు మైల వెంకట రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ పిల్లల ఆశ్రమానికి సహాయం అందించిన మంచికలపూడి



గుంటూరు, మేజర్ న్యూస్ : శ్రీనివాస్ మంచికలపూడి అమెరికా టనాట్స్ఉ మాజీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో గుంటూర్ నగరంలోని పట్టాభిపురం ప్రాంతం లోని మాతృశ్రీ పిల్లల ఆశ్రమానికి సుమారు రు. 50వేల విలువైన నిత్యవసర సరుకులను గురువారం అందజేశారు. శ్రీనివాస్ మంచి కల్లపూడి గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ రాఘవ సహాయ సహకారాలు అందించారు. శ్రీనివా స్ సేవా దృక్పథానికి మాతృశ్రీ పిల్లల ఆశ్రమం అభినందించారు. శ్రీనివాస్ మంచి కలపూడి అనేక సేవా కార్యక్రమాలను చేసి ప్రజాభిమానాన్ని పొందారు.

## తుఫాను నేపథ్యంలో నివాసాలు కోల్పోయిన బాధితులకు పొన్నూరులో చెక్కులు అందించిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మేజర్ న్యూస్ : తుఫాను నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందు జాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి అధికార యంత్రాంగాన్ని అలర్ట్ చేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని, దాని ప్రభావంతోనే తీవ్ర తుఫాను ఉన్నప్పటికీ ఆస్తి, ప్రాణనష్టం చాలావరకు తగ్గిందని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పొన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం పొన్నూరు మండలంలో తుఫాను కారణంగా నివాసాలు కోల్పోయిన బాధితులు పది మందికి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నష్ట పరిహార చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు షేక్ సైపుల్లా, పొన్నూరు మండల తహసీల్దార్ శ్రీకాంత్ కేదార్నాథ్, వైయస్సార్ సిపి ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

**- కొమ్మాలపాటి శ్రీధర్**



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: విశాల్ తుఫానుకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని పెద్దకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం పెదకూరపాడు మండలంలోని బలుసుపాడు గ్రామ పరిధిలోని మిచాంగ్ తుఫాన్ కు దెబ్బతిన్న పంట పొలాలను మండల తెదేపా నాయకులతో కలిసి శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి నష్టపోయినరైతులకు వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.వరద ఉధృతకు సంబంధించిన పంట కాలువలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. అధికారులు నష్టపోయిన పంట పొలాలను ఇంతవరకు సందర్శించిన దాఖలాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ఐదు ఆరు మాసాల్లోనైనా ఎస్టిమేషన్ వేసి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే మా నాయకులతో కలిసి రైతులకు నష్టపరిహారం అందే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి: కోడెల శివరాం



సత్తెనపల్లి మేజర్ న్యూస్: ఇటీవల రాష్ట్రాన్ని వనికించిన తుఫాను కారణంగా పల్నాడు ప్రాంతంలో నష్టపోయిన రైతాంగాని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువ నేత డాక్టర్ కోడెల శివరామ్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని అబ్బూరు, బట్లూరు గ్రామాల్లో యువ నేత డాక్టర్ కోడెల శివరాం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించి సంబంధిత రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సకాలంలో నీళ్లు విడుదల చేయకపోవడం కారణంగానే రైతులకు కోతలు ఆలస్యమై తుఫాను రూపంలో ఈ పరిస్థితి నెలకొంది అని కోడెల శివరాం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు నాయకులు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని వారికి చేయూతని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9న జాతీయ లోక్ అదాలత్

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: డిసెంబర్ 8 ం డిసెంబర్ 9వ తేదీ రెండో శనివారం పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జాతీయ లోక్ అదాలత్ జరగనుందని పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం మురళి గంగాధరరావు తెలిపారు. గురువారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కోర్టు నందు ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించే క్రమంలో పోలీసు అధికారులు, అదాలత్ సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు చూడాలని ఆకాంక్షించారు. అలాగే పిడుగురాళ్ల కోర్టు పరిధిలోనే కక్షిదారులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ కేసులను సామరస్య పూర్వకంగా రాజీచేసుకొని న్యాయం పొందాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులకు నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలి: జీవి



ఈపూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో మిచౌంగ్ తుఫాను వలన వేల ఎకరాల పంట నష్టపోయి రైతులు ఆర్థికంగా పలు ఇబ్బందులు పాలైనారని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలో మిచౌంగ్ తుఫాన్ దాటికి దెబ్బతిన్న పంట పొలాలను గురువారం ఆయన పరిశీలించారు.దెబ్బతిన్న పంట పొలాలను చూసి రైతులు తీవ్రంగా నష్టపోయారని జీవీ ఆవేదన వ్యక్తం చేశారు.తుఫాను దాటికి దెబ్బతిన్న వరి, మిరప, మొక్కజొన్న పంటలను రైతులు ఆయనకు చూపించి పంట ఎందుకు పనికి రాకుండా పోయిందని ఎంతో నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయనకు విన్నవించుకున్నారు.రైతులతో మాట్లాడి నష్టం జరిగిన పొలాలను పరిశీలించారు. అనంతరంఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో వరద బీభత్సం అధికంగా ఉందని పంట పొలాలు దెబ్బతిన్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని,అధికారులు పంట పొలాలను పరిశీలించడానికి రాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,నష్టపోయిన మిర్చి,వరి,శనగ, మొక్కజొన్న రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు తిరుమల శెట్టి బాలయ్య,గోపువారిపాలెం సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు,రాపర్ల మురళి, అయినాల కోటేశ్వరావు,చాపల మల్లయ్య, అంగలూరు మాజీ సర్పంచ్ సుబ్బయ్య రైతులు వున్నారు.

# నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం: ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : మిచౌంగ్ తుపాను ప్రభావం పెదకూరపాడు నియోజకవర్గంపై ఎక్కువగా ఉందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. మిచౌంగ్ తుపాను ప్రభావంతో అమరావతి మండలంలో నీట మునిగిన పంటలను అధికారులతో కలిసి పరిశీలించారు. పంట నష్టం అంచనాపై అధికారులకు పలు సూచనలు చేశారు. నరుకుళ్లపాడు, ఎంద్రాయి, మునుగోడు గ్రామల్లో పర్యటించిన ఎమ్మెల్యే నష్టపోయిన పంటలను పరిశీలించారు. రైతులను పరామర్శించారు. పంటలు ఇంకా నీటిలోనే ఉన్నాయని.. వరద తగ్గగానే అధికారులు పంట నష్టంపై అంచనాలు సిద్ధం చేస్తారని తెలిపారు. అమరావతి మండలంతో పాటు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పంట నష్టం అంచనాలు సిద్ధంచేయాలని అధికారులకు సూచించినట్టు చెప్పారు. ప్రకృతి ప్రకోపంతో నష్టపోయిన ప్రతి రైతును తమ ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్ట చేశారు. ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పత్తి, మిరపతో పాటు కంది, పెసర, మినప పంటలకు ఎక్కువ నష్టం వాటిల్లినట్టు చెప్పారు. ప్రత్యామ్నాయ పంటలుగా శనగ వేసే రైతులకు వెంటనే విత్తనాలు అందించాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. పంట నష్టంతో పాటు మేడిగడ్డ వాగు పూడికతీతపై సీఎం శ్రీ వైఎస్ జగన్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: రామకృష్ణ శ్రీనివాసరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిలిందని వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బహిరపట్నం రామకృష్ణ అన్నారు. క్రోసూరు మండల పరిధిలోని ఎర్రబాలెం పీసపాడు అందుకూరు క్రోసూరు ఊటుకూరు చెరువు లోతట్టు పైరులను మిర్చి పత్తి వరి నష్టపోయిన పంటలను గురువారం సిపిఐ రైతు బృందం పరిశీలిం చారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ పదివేల నుండి లక్ష రూపాయల వరకు మిర్చికి పెట్టుబడులు పెట్టి పదివేల నుండి వరి పశుపు లక్షల రూపాయలు పెట్టుబడి రైతులు మిచౌంగ్ తుఫాను వల్ల తీవ్ర నష్టం జరిగిందని స్పందించి రైతులను ఆదుకోవాలని రామకృష్ణ డిమాండ్ చేశారు . పెదకూరపాడు నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి కంచేటి పెద్దబ్బాయి మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు వెంటనే స్పందించి వర్షం లతో నష్టపోయిన రైతులకు అధికారుల చేత పంట నష్టం అంచనా ఏసి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మండల సిపిఐ కార్యదర్శి నాగేశ్వరరావు విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు పశువులేటి యాదగిరి ఈ పాండు తదితరులు పాల్గొని వర్షానికి నష్టపోయిన మిర్చి పత్తి వరి పరిశీలించారు.

# పంట పొలాలను పరిశీలించిన లాంపారం శాస్త్రవేత్తలు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు లో లాంఫాం శాస్త్రవేత్తలు డాక్టర్ బి శ్రీకాంత్, డాక్టర్ వై పుష్పరేణీలు ప్రత్తి,మిరప, అపరాల పంటలు వేసిన పొలాలను పరిశీలించారు. మిచాంగ్ తుఫాను వలన కురిసిన వర్షాలకు వివిధ పంటలలో తీసుకొనవలసిన చర్యల గురించి రైతులకు తెలియజేశారు. శనగ, మినుము, కంది వేసిన పొలాలలో ఇనపదాతు లోపాన్ని సవరించుటకు మరియు సమర్ధవంతంగా కోలుకోవడానికి ఫెర్రస్ సల్ఫేట్ 5 గ్రాములు, సిట్రిక్ యాసిడ్ 0.5 గ్రా,మరియు యూరియా 20 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. వారం తరువాత1% 13-0-45 లేదా 19-19-19 పిచికారి చేయుట వలన మొక్క త్వరగా కోలుకుంటుందని తెలిపారు.వేరు కుళ్ళు మరియు ఆకుమచ్చ తెగుళ్లను నివారించడానికి హేగ్జాకోనాజోలు 2 మిల్లీలీటర్లు లేదా ప్రాపి కొనజోల్ ఒక మిల్లి లీటరు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకొనవలెనని తెలిపారు. ప్రత్తిలో అధిక వర్షాలకు భూమిలో తేమ ఎక్కువగా ఉండటం వలన మొక్కలు ఎర్రబడటం,వడలటం, ఎండిపోవటం నివారించుటకు 20 గ్రాముల యూరియా లేదా 20 గ్రాముల 13 -0 45 మరియు 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ తో లీటర్ నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి. తెగుళ్ల వ్యాప్తి చెందకుండా ముందుగానే 3 గ్రాముల మాంకోజెబ్ లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.తెగులు సోకిన పొలంలో లీటరు నీటికి ఒక మిల్లి లీటర్ ప్రాపికొనజోల్ లేదా రెండు మిల్లీలీటర్ల హెక్సాకొనాజోల్ పిచికారీ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీమతి ఐ. శాంతి, గ్రామ ఉద్యాన సహాయకులు శ్రీ హసన్ బాజీ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ను కలసిన రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: శాసన మండలి సభ్యులు, కృష్ణా - ఎన్టీఆర్ - గుంటూరు జిల్లా వైఎ స్సార్ రీజనల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ ను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, ఎమ్.ఆర్.ఫౌండేషన్ ఛైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు గురువారం పట్టణంలోని ఆయన మర్రి రాజశేఖర్ నివాసగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వర్తమాన రాజకీయాలు, ప్రస్తుత పరిణామాల గురించి వారు కొద్దిసేపు చర్చించారు. ముందుగా మర్రి రాజశేఖర్ కు మల్లెల రాజేష్ నాయుడు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## దెబ్బతిన్న పంటలు పరిశీలన



మాచర్ల, మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాలతో జమ్మలమడక గ్రామంలో దెబ్బతిన్న పంటలను తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాచర్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నేరేటి వీరస్వామి యాదవ్ మాట్లాడుతూ తుఫాను వలన తీవ్ర పంట నష్టంతో రైతులు తల్లడిల్లిపోతున్నారని, పంట నష్టంను అంచనా వేసి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోపార్టీ నాయకులు కోటేశ్వరరావు, గోవిందయ్య, కాశయ్య తదితర పార్టీ నాయకులు ఉన్నారు.

## పంట నష్టం అంచనా కొసం కమిటీ ఏర్పాటు

**- మంత్రి అంబటి రాంబాబు**

నరసరావుపేట, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా పంట నష్టం అంచనా కొసం పల్నాడు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేశామని రాష్ట జలవనురుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ కారణంగా పంట దెబ్బతిందన్న వాటిపై అంచనాలను తయారు చేయుటకు ఈనెల 9 తేదీ నుంచి సంబంధిత కమిటీలతో పంట నష్టం అంచనాలను వేయనున్నట్లు తెలిపారు. 35% దెబ్బతిన్న పంటలకు అంచనాలను అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేయాలని అన్నారు. గత పంటల కంటే 2వేలు అదనంగా అందిస్తున్నామన్నారు. పంటల నష్టం పై వరి, పత్తి, మిరప, సెనగ, కూరగాయలు, అరటి, మామిడి పంటలకు, మూగ జీవాలకు నష్టం అంచనాలను వేయాలని అధికారులకు సూచించారు. రైతులు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు మేలు చేసే ప్రభుత్వం ఇదని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పంట నష్టపోయిన ప్రతి ఒక్కరికి అంచనాలు వేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 9నుంచి పంటల నష్టం అంచనాలను తయారు చేస్తున్నామన్నారు.ఎంత నష్టం ఉన్న తప్పనిసరిగా నమోదు చేస్తారని, రైతులెవరు అదే చెప్పావద్దని పేర్కొన్నారు.

# పదేళ్లు అధికారం ఇస్తే కళ్ళముందున్న స్టేడియాన్ని అభివృద్ధి చేయలేకపోయిన : ఎమ్మెల్యే ముస్తఫా



గుంటూరు, మేజర్ న్యూస్: బ్రహ్మానంద రెడ్డి స్టేడియం దుస్థితిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్, ప్రజాధనాన్ని దోచుకునేందుకే ఆడుదాం ఆంధ్రా పథకం,ప్రజల జీవితాలతో ఐదేళ్లుగా ఆటాడుకుంటుంది చాల్లేదా జగన్ రెడ్డి, రాష్ట్రంలోనే అతిపెద్ద అసమర్ధ ఎమ్మెల్యే ముస్తఫా, ఎంతోమంది గొప్ప క్రీడాకారులను అందించిన బ్రహ్మానంద రెడ్డి స్టేడియాన్ని అభివృద్ధి చేయటంలో పూర్తిగా విఫలమైన స్థానిక శాసనసభ్యుడు ముస్తఫా తీరుపై జనసేన పార్టీ గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పాలకుల, అధికారుల నిర్లక్ష్యంతో చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న స్టేడియం దుస్థితిపై గురువారం జనసేన పార్టీ శ్రేణులు స్టేడియంలో పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో రెండు పర్యాయాలు ప్రజలు అధికారమిస్తే నియోజకవర్గాన్ని ముస్తఫా అభివృద్ధికి ఆమడదూరంలో ఉంచారన్నారు. రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గం అట్టడుగు స్థాయిలో ఉందంటూ విమర్శించారు. పదేళ్లు అధికారమిచ్చినా తన కార్యాలయం ఎదుట కళ్ళముందు ఉన్న స్టేడియాన్ని అభివృద్ధి చెయ్యలేని అసమర్ధ నాయకుడు ముస్తఫా అంటూ ధ్వజమెత్తారు. గుట్కా , గంజాయి వంటి మాదకద్రవ్యాల సరఫరాపై ముస్తఫాకు ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై లేదని దుయ్యబట్టారు. గుంటూరు కమల్ హాసన్ గా పేరొందిన ముస్తఫా కపట నాటకాలని ప్రజలు గమనించారన్నారు. తన మోహాన్ని ప్రజలు కు చూపించలేక రానున్న ఎన్నికల్లో తన కుమార్తెను నియోజకవర్గంలో పోటీ చేయించాలని చూస్తున్నారని విమర్శించారు. నాలుగున్నారేళ్లుగా జగన్ రెడ్డి ప్రజల జీవితాలతో ఆడుకున్నది చాలదన్నట్లుగా ఆడుదాం ఆంధ్ర అంటూ కొత్త పథకాన్ని తెచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న క్రీడా మైదానాలను, క్రీడాకారులను ఏనాడూ పట్టించుకోని ముఖ్యమంత్రి ఇప్పుడు ఆడుదాం ఆంధ్ర అంటూ రావటం సిగ్గుచేటన్నారు. ప్రజాధనాన్ని దోచుకునేందుకు ప్రవేశ పెట్టిన మరో పథకంగానే ఈ పథకాన్ని ప్రజలు భావిస్తున్నారని నేరేళ్ళ సురేష్ అన్నారు. నగర ప్రధాన కార్యదర్శి యడ్ల నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ సుమారు లక్షమందికి పైగా ప్రేక్షకులు కూర్చునే సామర్ధ్యం కలిగిన స్టేడియాన్ని పాలకులు తమ అసమర్ధతతో నిరుపయోగంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టేడియంలో క్రీడాకారులకు, కోచ్‌లకు, వివిధ ఆటల నిర్వహణ కు నిర్మించిన నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడే వైసీపీ నేతలకు క్రీడల విలువ ఎలా తెలుస్తుందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ , జన సేన కూటమి అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచాక స్టేడియం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని నాగమల్లేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, నగర ఉపాధ్యక్షులు చింత రేణుక రాజు, నగర ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి ఉపేంద్ర, నగర కార్యదర్శులు బండారు రవీంద్ర, సుధా నాగరాజు,తోట కార్తీక్, షేక్ బాషా, పావులూరి కోటేశ్వరరావు, షేక్ అయుబ?న్, కల్లగంటి త్రిపుర కుమార్, %యాఎ% ఆశ,తిరుమల శెట్టి కిట్టు, తిరుమల శెట్టి నరేష్,నగర సంయుక్త కార్యదర్శులు పులిగడ్డ గోపి,బొందిలి నాగేంద్ర సింగ్, బందెల నవీన్ బాబు,మరియు డివిజన్ అధ్యక్షులు రోశయ్య, శేఖర్, సురేష్, దాసరి అశోక్, ఏడుకొండలు, శాంతి కుమార్, బాలకృష్ణ, నరేష్, గట్టు శ్రీకాంత్, యాట్ల దుర్గాప్రసాద్, మరియు కోల, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి వద్రాణం



పెదకాకాని మేజర్ న్యూస్ : తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పొన్నూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రాష్ట్ర కార్యదర్శి వద్రాణం మార్కండేయ బాబు డిమాండ్ చేశారు. మిచౌంగ్ తుపాను' కారణంగా పొన్నూరు నియోజకవర్గంలోని పెద్దకాకాని మండలంలో భారీగా పంట నష్టం జరిగిన ప్రాంతాల్ని పరిశీలించడానికి పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి అయినటువంటి "వద్రాణం మార్కండేయబాబు"గారు కొప్పురావూరు – వెనిగళ్ళ– పెదకాకాని –గొల్లమూడి –ఉప్పలపాడు –వెంకట కృష్ణాపురం మరియు మండలంలోని వివిధ గ్రామాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఈ మండల అధ్యక్షులు వీరెళ్ళ వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, జన సైనికులు, వీర మహిళలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# తుఫాను బాధితులకు సరుకులు పంపిణీ



పెదకాకాని మేజర్ న్యూస్ : మిచాంగ్ తుఫాను కారణంగా మండల పరిధిలోని నంబూరు గ్రామానికి చెందిన 56 కుటుంబాల వారికి గురువారం సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ నగేష్, ఆర్ఐ రాజేశ్వరి, సచివాలయం–4 వీఆర్వో, రాష్ట్ర ఎంఎస్ఎంఎల్ స్టేట్ డైరెక్టర్ భీమవరం విజయలక్ష్మి, కార్పొరేషన్, వెల్ఫేర్ డెవలప్మెంట్ డైరెక్టర్ జొన్నల అవినాష్ రెడ్డి, జిల్లా వక్ఫ్బోర్డ్ డైరెక్టర్ సుభాని, పి ఏ ఎస్ సి చైర్మన్ భీమవరపు కోటిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.నిత్యావసరాల సరుకులు పంపిణీ చేశారు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ విద్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెనిగండ్ల,బుడగ జంగాల కాలనీలో మిచాంగ్ తుఫాన్ వల్ల ఇబ్బంది పడుతున్న 30 కుటుంబాల వారికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్, విద్యా ఫౌండేషన్ వారి సహాయంతో నిత్యావసరాల సరుకులైన కందిపప్పు,గోధుమ, బొంబాయి రవ్వ, తాలింపు గింజలు, శనగలు,చింతపండు, ఆయిల్ ప్యాకెట్, రాగి పిండి10 సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్, విద్యా ఫౌండేషన్ సంస్థ వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యమే పంట నష్టాన్ని కారణం



పెదకాకాని మేజర్ న్యూస్ : మిచాగ్ తుఫాను ప్రభావం వల్ల మండలంలోని నంబూరు గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆపద ముంచుకొస్తుందని తెలిసినా కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడమే ఈరోజు రైతులు ఎంతగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ,ఇరిగేషన్, కాలువలు బాగా చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. కాలువలు బాగు చేయకపోవడం వలన డ్రైనేజీల్లో నీళ్లు పోక ఇప్పుడు మనం చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యమే పంట నష్టానికి కారణం - ధూళిపాళ్ళ



పెదకాకాని మేజర్ న్యూస్ : ఆపద ముంచుకొస్తుందని తెలిసి కూడా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడమే ఈరోజు రైతులు ఎంతగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ ధూళిపాల నరేంద్ర కుమార్ ఆరోపించారు పెదకాకాని నంబూరు వెంకట కృష్ణాపురం ఉప్పలపాడు గ్రామాలలో తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను ధూళిపాళ్ళ గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం వల్ల రైతాంగానికి నష్టం జరిగిందని కాలవలు బాగు చేయక పోవడం వలన డ్రైనేజీల్లో నీళ్లు పోక మురుగునీరు పారే సౌకర్యం లేక రోజులు తరబడి నీళ్లలోనే పంట ఉండిపోవడంతో తీవ్ర నష్టం జరిగిందన్నారు. నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతాంగ సమస్యల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని చూపెట్టడం జరిగిందన్నారు రైతులకు సంబంధించి పంట కాలువలు ఇరిగేషన్ కాలువలు నిర్వహించడం కానీ డ్రైనేజీ కాలువలు బాగు చేయడం గాని చేయక పోవడం అలాగే రైతులకు సంబంధించిన డొంకల కు సంబంధించి రోడ్లు వెయ్యకపోవడమే ఈ భారీ నష్టానికి కారణమన్నారు నష్టపోయిన ప్రతి ఎకరాకి నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని అన్నారు కాబట్టి ప్రభుత్వమే బాధ్యత వహించి ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ప్రారంభం : వేణుగోపాల్ రెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో మిచాంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని, పంట నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డికి తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి మిచాంగ్ తుఫాను వల్ల కలిగిన నష్టం, తదుపరి చేపట్టిన సహాయ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. తుఫాను ప్రభావిత జిల్లాల్లో విద్యుత్, రహదారులు, త్రాగునీరు పునరుద్ధరణ చర్యలు, పంట నష్టాల అంచనా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మిచాంగ్ తుఫాను ప్రభావంతో 229 ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే బుధవారం నాటికి పూర్తి స్థాయిలో పునరుద్దరించటం జరిగిందన్నారు. వర్షాలు వలన ఇళ్ళలోని నీరు చేరిన 58 కుటుంబాలను పునరావస కేంద్రాలకు తరలించామని, వారికి ప్రభుత్వ నిర్దేశించిన విధంగా నిత్యవసర సరుకులు, నగదు అందించటం జరిగిందన్నారు. వర్షాలు వలన 19 ఇళ్లు దెబ్బతిన్నాయని వాటిని ఎన్యూమరేషన్ చేయటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి సంబంధించి 41,000 హెక్టార్లలో ఉన్న వరి పంట , 15,000 హెక్టర్లలో ఉన్న మినుము, శెనగ తదితర పంటలు, 27,000 ఎకరాల్లో ఉన్న ఉద్యాన పంటలు తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వాలిపోయి, వర్షం నీరు ప్రవహించిందన్నారు. డ్రెయిన్ల ద్వారా పోలాల్లో చేరిన నీటిని వెలుపలకి పంపించటం జరిగిందని, నీరు వేగవంతంగా డ్రెయిన్లలోకి పంపి పంట నష్టాన్ని తగ్గించేందుకు 30 ప్రాంతాల్లో డ్రైన్లలో ఉన్న అడ్డంకులను 16 మిషన్లు ను ఏర్పాటు చేసి తొలగించటం జరిగిందన్నారు. పనులను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించటం జరిగిందని గురువారం నాటికి పోలాల్లో ఉన్న నీటిని పూర్తి స్థాయిలో తొలగించటం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వర్షాలకు తడిచిన పంట సశ్యరక్షణ చర్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రత్యామ్నాయ పంటగా బెంగాల్ గ్రామ్ ను నాటుకోవటానికి సబ్సీడీ పై విత్తనాలు అందించటానికి 10,000 మెట్రిక్ టన్నులు అవసరమని ప్రతిపాదనలు పంపించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, సీపీఓ శేషశ్రీ, డీఎంహెచ్ఓ డా. శ్రావణబాబు, పశుసంవర్ధక శాఖ జెడీఏ డా. జెపీ వెంకటేశ్వర్లు, పంచాయితీ రాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ శిరీషా తదితరులు పాల్గొన్నారు.